

# ఆరోగ్య భాగ్య చక్రం

## మీ జాతకం - మీ ఆరోగ్యం

- వేదాంతం శ్రీపతి శర్మ

ఆరోగ్య భాగ్య చక్రం
(మీ జాతకం - మీ ఆరోగ్యం)

వేదాంతం శ్రీపతిశర్మ

# సమర్పణ

వెతుక్కోకుండా
నైతిక బలాన్నీ, ఆత్మబలాన్నీ,
రెండింటినీ మించి దైవబలంవైపు
నడువగలిగే మార్గాన్నీ ప్రసాదించిన

నా తల్లిదండ్రులు
శ్రీమతి వేదాంతం కృష్ణవేణి,
డా॥ వేదాంతం ఆంజనేయకుమారస్వామి గార్ల
పాదపద్మములకు
ఈ అర్భకుని చిరు పుస్తకం
అంకితం....

– వేదాంతం శ్రీపతిశర్మ

# ముందుగా ఓ మాట

## అంబితమే, నదీతమే, దేవితమే, సరస్వతి....

మాటలు తడబడినప్పుడు విద్య అనుటకు బదులు దివ్య అనవచ్చు. అమ్మ ఒడిలోకి సర్వతంత్ర స్వతంత్రంగా వెళ్లి వాలిపోయి నాకు ఇక్కడ రక్షణ, ఇదే నా ఇల్లు, ఇక్కడి నుంచి ఎక్కడికైనా వెళ్లి తిరిగి ఇక్కడికే రావాలి అనే ఆలోచన సంపూర్ణమైన విద్య. అంబ అను స్వరూపమే విద్య. ఎక్కడి నుండో ఎక్కడికో ఇక్కడి ప్రదేశం మీదుగా ప్రవహించే నది- సనాతన జ్ఞానవాహిని విద్య. మనస్సును నిర్మలంగా ఉంచి నూతనత్వానికి స్వాగతం పలుకగలిగే ఒక ప్రసాధనం, పుణ్యనదీ స్నానం. నిరంతరం ఆలోచనల ప్రవాహంలో మునిగి తేలుతూ వాటితోనే ఒక ద్వంద్వ యుద్ధం చేస్తూ కాగితం మీద ఒక నిర్ద్వంద్వమైన విషయాన్ని ప్రతిపాదించగల్గటమే విద్య. జ్ఞానం వల్లనే దేవతలు దివ్యత్వం పొందియున్నారు. దేవతలు సరస్వతీ స్వరూపాలు. అందుచేతనే సమస్త కర్మలు జ్ఞానమందే పరిసమాప్తి అవుతున్నాయి.

చాలా కాలం క్రితం వినాయకుని విగ్రహాలు పాలు తాగేసాయన్నారు. కొందరు నవ్వారు. కొందరు స్పూనులో ఏర్పడ్డ భౌతిక పరిణామం అన్నారు. ఆ సమయంలో ఇండియా టుడే పత్రికలో ఒక మంచి వ్యాసం వచ్చింది. వైజ్ఞానిక యుగం, మూఢనమ్మకాలు, ఇలా ఎన్నో అంశాల మీద చర్చ సాగింది. అదే వ్యాసంలో ఒక మాట కూడా చెప్పారు. "ఊరకే గొడవలు పడకుండా ఈ సమయంలోనే ఇటువంటి ప్రక్రియ ఎందుకు ముందుకు వచ్చింది అనేది పరీక్షించి మనిషికి పనికి వచ్చేవిధంగా పరిశోధనలు చేస్తే తప్పేముంది అని కూడా ఆ వ్యాస రచయిత అడిగాడు! ఇది నిజమైన విద్య! అంతతోగత్వా ఏ రకమైన విజ్ఞానమైనా ఒక పద్ధతి మాత్రమే. కేవలం పదార్థం అనేది పరమార్థమైపోదు. కొన్ని రోజుల తరువాత ఒక వారపత్రికలో మరో వ్యాసం వచ్చింది. గ్రహాలన్నీ ఒక త్రాటిమీదకి రావటం దాదాపు అరవై సంవత్సరాలకి ఒకసారి జరుగుతుంది. అలా జరిగినప్పుడు 'సినర్జీ' అంటే ఎనర్జీ పాయింట్స్ ఒక సూత్రం మీదకి రావటంతో అన్ని రకాల శక్తి సంపదలన్నీ ఒకొరికొకరు ఇచ్చి పుచ్చుకోవటం జరుగుతుంది. ఆ సమయంలో ప్రతి గ్రహానికీ సహజంగా గల స్పందనలో మార్పు కనిపిస్తుంది. ఇది ఎక్కువ సమయం ఉండదు. అన్నీ కదులుతూనే ఉన్నాయి మరి! ఈ ప్రభావం వినాయకుని ద్వారానే ఎందుకు కనిపించింది?

అన్ని ఎనర్జీ పాయింట్స్‌కు మూలాధారం వినాయకుడని గుర్తించి ఆయనను పూజిస్తున్న సంగతి మనకు తెలిసిందే...

జ్యోతిషశాస్త్రంలో ఆరోగ్యం, అనారోగ్యం, వీటి మీద గ్రహాల, గ్రహస్థితుల ప్రభావాలు, వ్యాధుల నివారణ, చికిత్స వంటి అంశాలమీద చాలా కాలం క్రితం 'ఆంధ్రప్రభ' దినపత్రికలో ప్రతి రవివారం 'ఆరోగ్య భాగ్యచక్రం' అనే శీర్షిక క్రింద నేను వ్రాసిన వ్యాసాలు వరుసగా ప్రచురింపబడినాయి. ఆ రోజుల లోనే చాలామంది జ్యోతిష శాస్త్రవేత్తలు, వైద్యులు ఈ వ్యాసాలు కలబోసి ఒక పుస్తక రూపంలో విడుదల చేస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు.

ముఖ్యంగా చెప్పాలంటే ఒక ప్రముఖ మానసిక వైద్యులు జ్యోతిషపరమైన అంశాలను మానసిక వైద్యవిధానంలో కలిపి చూసినప్పుడు అద్భుతమైన ఆలోచనలు కలుగుతున్నాయని అభిప్రాయపడ్డారు.

ఆమాటకొస్తే జ్యోతిషం అన్ని విషయాలను మూడు ధృవాలమీదుగా పరిశీలిస్తుంది- లౌకికం, అలౌకికం, తాత్వికం. ఆరోగ్యం విషయంలోనూ అంతే. అందుచేత అనారోగ్యం అనేది తొలుత సూక్ష్మ శరీరంలో ఉంటుందన్న వాదన కేవలం జ్యోతిషపరంగా చాలా గట్టిగా వినిపిస్తుంది. జన్యుశాస్త్రంలో గల జెనెటిక్ కోడ్ వ్యవహారం ఈ ప్రక్రియకు దగ్గరగా ఉంటుంది.

మారియా మాంటెసరీ గారి 'ద అబ్సార్బెంట్ మైండ్' పుస్తకంలో శిశువును ఎత్తుకునే పద్ధతులకీ, వాళ్లు పెద్దవాళ్లైన తరువాత వాళ్లు ప్రదర్శించే మానసిక వ్యవహారానికీ గల సంబంధాన్ని ఆవిష్కరించటం జరిగింది.

మనిషి వ్యావహారిక స్పందన ఎన్నో అంశాలతో ముడిబడియున్నది. చిత్తశుద్ధిగల సాధకునికి ఏది విజ్ఞానం, ఏది ఆచారం, ఏది శాస్త్రం... అనే విభజనతో పెద్ద పనిలేదు. వేదా : శాస్త్రాణి విజ్ఞానమేతత్ సర్వం జనార్దనాత్! ఈ భూమిమీద మనుగడకు ఉపయోగపడేది సాధించవలసిందే! అలాగని అన్ని పద్ధతులనూ కలబోసి దేనినీ గౌరవించకుండా యాత్ర కొనసాగించటం సమంజసం కాదు. మందు కావాలి, డాక్టర్ అక్కరలేదు, మంత్రాలు చదివే పురోహితుడు కావాలి, వైదిక సంప్రదాయం అక్కరలేదు. జ్యోతిష్కుని వద్ద ఏదో చెప్పించుకుంటాం కానీ ఆ విద్య ఆవిర్భవించిన వేదాంగంతో పనిలేదు, వేదాలలోని విజ్ఞానం కావాలి, సంస్కృతభాష ఎందుకు? ఇలా ఆలోచించే వారితో సమాజం నిండిపోవటం ఎప్పటికీ శ్రేయస్కరం కాదు.

'ఆరోగ్య భాగ్యచక్రం' పుస్తకం రూపం దాల్చటం వెనుక ఒక చిన్న కథ ఉన్నది. ఇటీవల కొందరు సహచరులు నా వద్ద జ్యోతిష శాస్త్ర అధ్యయనం చేయటం ప్రారంభించారు. వారితో జ్యోతిషం, అనారోగ్యం, విషయాల మీద చర్చలు జరుపుతూ ప్రతి రోజూ ఒక అంశాన్ని పరిశీలించి వ్రాసుకొని ఆ విషయాన్ని మర్నాడు వారితో చర్చించినప్పుడు కలిగిన స్పందనలను తిరిగి ఆ వ్యాసంలో చేర్చి ఈ పుస్తకాన్ని పూర్తి చేయటం జరిగింది. అందుచేత వారందరికీ నా కృతజ్ఞతలు. స్వాధ్యాయం, సాధన, ఉపాసన, తపస్సు– వీటిలో నిమగ్నమవ్వాలంటే పునాదులవైపు ఎన్నిసార్లు వెళ్లాల్సిన సందర్భాలు ఏర్పడితే సాధకుడికి అంతమంచి ఫలితం లభిస్తుందని ఈ మధ్యనే అర్థమవుతోంది....

ఈ బృందంలో సభ్యులుగా ఉన్న హోమియో వైద్యులు డాక్టర్ వి.శ్రీకృష్ణప్రసాదు గారు ఎన్నో విలువైన విషయాలను తెలిపారు. వారు 'జ్యోతిష వైద్యులు' కాబట్టి ఇక్కడ ప్రస్తావించిన వ్యాధులు, చికిత్స, గ్రహస్థితుల విషయంలో పాఠకులు వారిని సంప్రదించగోరిన వారు 9849846450 మొబైల్ నం.నందు మాట్లాడగలరు. వారికి నా కృతజ్ఞతలు. నన్ను సంప్రదించాలనుకున్న వారు కూడా ముందుగా వారితో మాట్లాడటం మంచిది.

జ్యోతిష్కులకీ, సామాన్యులకీ, వైద్యులకీ ఈ పుస్తకం సమానంగా ఉపయోగపడగలదని ఆశిస్తున్నాను.

ఇది 'మెటీరియా మెడికా' కాదు. డాక్టర్‌ని సంప్రదించకుండా ఈ పుస్తకాన్ని చదివి వైద్యం చేసుకోవటం సరైన పనికాదు.

అడిగిన వెంటనే ముద్రణ ఖర్చులు నేను భరిస్తానని చెప్పి అభయం ఇచ్చిన ఆప్తులు, శ్రీ కె.శ్రీనివాసరాజు గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఈశ్వరుడు వారి కుటుంబాన్నీ ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధితో చల్లగా చూడాలని కాంక్షిస్తున్నాను.

ఈ పుస్తకాన్ని చక్కగా డిజైన్ చేసి సకాలంలో ముద్రించి ప్రచురించిన .................................. కు ప్రత్యేక కృతజ్ఞతలు.

శుభం భూయాత్!

– వే॥ శ్రీపతిశర్మ

శ్రీ నందన నామ సంవత్సర విజయదశమి

తేదీ: 24.10.2012

# ఆరోహణ

'ఆరోహణుత్తరాన్ దివం దేవ: హృద్రోగం మమ సూర్య హరిమాణంచ నాశయ' అని మహాశౌరం పలుకుతున్నది. ఉత్తర దిశగా ఆరోహిస్తున్న సూర్యుని ధ్యానిస్తూ, నా హృద్రోగమునూ, హరిమాణమును (పచ్చకామెర్లు) నశింపచేయుమని ఉపాసకుడు ప్రార్థిస్తున్నాడు.

ఏముంది ఈ ఉత్తర దిశలో? భూమి తన ఉత్తర ధృవంవైపు ఎదుగుతూ వచ్చిందని మనకి తెలుస్తున్నది. తన చుట్టూ తాను తిరుగుతున్నప్పుడు కలిగే స్పందన వలన కుమ్మరివాని కుండ మట్టిలోంచి, మట్టితోనే పైకి లేస్తూ తనను తాను ఏర్పరచుకుంటున్నట్లు భూమి కూడా ఏర్పడుతూ వచ్చి అంతరిక్షంలోని వివిధ శక్తుల స్పందనకు తనను తాను సమన్వయ పరచుకుని ఈ అస్తిత్వంలోని తన నిరంతర ప్రక్రియ, స్పందన ద్వారా స్థిరపడి ఇంకా అలా తిరుగుతూనే ఉంది. ఉత్తర ధృవం దక్షిణ ధృవం కంటే కొద్దిగా తక్కువ విస్తారంగా ఉంటుంది. ఉత్తరం అందుచేత ఎదుగుదలకు, అభివృద్ధికి, ఆత్మసాక్షాత్కారం వైపుకు సాగే మార్గం.

అభివృద్ధి వైపుకు వెళుతున్నామంటే అనారోగ్యమనే అవరోధాన్ని అధిగమించాలి. అనారోగ్యాన్ని నశింపచేయుము అని చెప్పేముందు అభివృద్ధిని సాధించే సూర్యుని ఆ దిశగా ఆరోహిస్తున్నట్లు ధ్యానించటం విశేషం. భూమికి అంతరిక్షం భిన్నంగా లేదు. శృతులు 'భూమిరంతరిక్షమ్' అని చెబుతున్నాయి. మనం భూమికి భిన్నంగా లేము. సూర్యుడు కేంద్ర బిందువుగా ఉన్నాడు. 'అప్రాద్యావా పృథివీ అంతరిక్షగ్ం సూర్యఆత్మా జగత:' అని చెప్పబడింది. తను కారకుడు, పితృకారకుడు, ఆత్మకారకుడు అయిన సూర్యుడు మనలను, మన అస్తిత్వమును, మనలోని స్పందనను నిరంతరం శాసిస్తున్నాడు. అందుచేత పెద్దలు 'ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్' అని చెప్పారు. ఈయన అందరికీ ఆరోగ్యం ఇవ్వడా?

ఆయన ఇవ్వటం కాదు, మనం పుచ్చుకునే పరిస్థితిలో ఉన్నామా? ఆ పరిస్థితి ఏమిటి? ఆ ఆరోగ్యం ఎప్పుడు ప్రాప్తిస్తుంది? ఎలా సంభవం? ఇవి ఆలోచించవలసిన ప్రశ్నలు.

నా అనారోగ్యం నా పూర్వజన్మలోని దుష్కర్మల యొక్క ఫలితం అని చాలామంది చెబుతారు. మరి ఆరోగ్యం సత్కర్మల ఫలితమేనా? తిరిగి వేదాన్ని ఆశ్రయిద్దాం. సూర్యుడు కర్మలను చేయమని జీవులను ప్రేరేపిస్తాడని చెప్పబడింది. జాగ్రత్తగా ఆలోచిస్తే ఆరోగ్యానికి, అభివృద్ధికి, కర్మల ఆచరణకి, సాధన మార్గానికి చక్కని సంబంధం మనకి కనిపిస్తోంది.

ఒకరి జాతకంలో లగ్నం నుండి ఆరవ స్థానం ఆరోగ్యాన్ని, అనారోగ్యాన్ని సూచిస్తున్నదని చాలామందికి తెలుసు. పదవ స్థానం కర్మస్థానం అనబడుతుందన్న సంగతే చాలా మందికి తెలుసు. కానీ ఆరవ స్థానంలో ఒక పని పట్ల వ్యక్తికి ఎటువంటి స్పందన ఉంటుందనేది కేవలం అంతర్లీనమైన పరిశీలన ద్వారానే తెలుస్తుంది. ఇందులో ఆరవ స్థానం ప్రాతినిధ్యం వహిస్తుంది.

ఆరు ఋతువులు అరవై మార్లు గడచినప్పుడు జరిగే షష్టిపూర్తికి, ఉగ్రరథ శాంతికి, అర్కుని ఆరోహణకి, ఆరుకి, ఆరోగ్యానికీ, ఆరుయుగానికీ, ఆత్మసాక్షాత్కారానికీ, అరవై ఆర్లు మూడువందల అరవై డిగ్రీల వృత్తానికీ, ఆ ఆరోగ్యమనే వృత్తాంతానికీ కీలకమైన సంబంధం ఉంది. ఈ పుస్తకానికి ఇదే ఇతివృత్తం!

కాలం అనే పదానికి విషమనే అర్థం కూడా ఉంది. కాళిదాసు రచించిన 'కాలామృతం' అనే గ్రంథం తన శీర్షికలోనే ఈ విద్య గురించి జ్ఞానామృతాన్ని పంచి పెట్టింది. కాలమే అమృతం, కాలమే విషం. కాలానుగుణంగా కలిగే ఆలోచనలలోనూ రెండూ ఉన్నాయి. విషం వలన మరణం సంభవిస్తుంది. మరి దేని వలన బ్రతికియున్నాము?

చాలా మందులలో విషం ఉంటుంది. అవి దేనిని నశింపజేస్తున్నాయి? రోగాన్నా? మనిషినా? జీవించియున్న మనిషి అమృతమూర్తి!

సకాలంలో కాలం గుణగణాలను తెలుసుకున్నప్పుడు కాలమే అమృతంగా మారుతుంది. తత్వం ఒకటే. అది

కాలంలోనే ఉన్నది తెలిస్తే ఇటూ, లేకుంటే అటూ...

అదే జ్యోతిషం!

\- - - 0 - - -

# ఆరోగ్యం

ఒక స్వామీజీ చాలా మందిని కూర్చోపెట్టి ఒక విధమైన ప్రాణాయామ ప్రక్రియ నేర్పుతున్నాడు. ఇన్నిసార్లు ఇలా శ్వాస నిశ్వాసల ప్రక్రియ పూర్తయిన తరువాత మీ అందరూ ఒక విధమైన పరిస్థితిలోకి వెళ్లటం వలన మీకు నిద్రలాగా అనిపిస్తుంది. అందుచేత అందరూ దూరం దూరంగా కూర్చుని అలా అనిపించినప్పుడు నేల మీదకి వాలిపోండని చెప్పాడు. ఆ అనుభూతిలో రకరకాల జ్ఞాపకాలు, ఏవేవో దృశ్యాలు, ఇలా చాలా కనిపించగలవని చెప్పాడు. అలాగే కొద్దిసేపట్లో అందరూ చక్కగా నేల మీద కాళ్లు జాపేసి ఒరిగిపోయారు. కొంతమంది వాళ్లల్లో వాళ్లు ఏవేవో మాట్లాడుకోవటం ప్రారంభించారు. ఒకళ్లిద్దరు ఎందుకో విపరీతంగా ఎవరో కితకితలు పెడుతున్నట్లు నవ్వటం మొదలు పెట్టారు. ఒకాయన నేను ఇప్పుడప్పుడే లేచే మాటే లేదన్నట్లు పడుకున్నాడు. ఆ ప్రాణాయామ ప్రక్రియ పెద్దగా వంటపట్టని వారు కొందరున్నట్లున్నారు. డబ్బు చెల్లించి ఇలా ఓ వారం రోజులు శిబిరానికి వచ్చినందుకు ఈ రూపంలోనైనా విశ్రాంతి లభించగలదనే ఆలోచనతో వారు పడుకున్నారు. ఓ గంటసేపు కాలం గడచింది. అందరూ లేచారు కానీ ఒకాయన అలానే చక్కగా నిద్రపోతున్నాడు. ఆయనను లేపకండి, అలాగే పడుకోనీయండి అన్నారు.

ఆరోజు కార్యక్రమం యావత్తూ అయిపోయిన తరువాత ఆయన లేచాడు.

'ఎలా ఉంది?' స్వామీజీ అడిగాడు.

'చాలా రోజుల తరువాత చక్కని నిద్ర పట్టింది' అన్నాడు.

'ఏవైనా దృశ్యాలు కనిపించాయా?'

'లేదు'

'మీకు ఆనందంగా ఎప్పుడుంటుంది?'

'ఇంట్లో అందరూ ఆరోగ్యంతో సుఖంగా ఉన్నప్పుడు'

స్వామీజీ ఆలోచించాడు.

'మీకు ఆరోగ్యం బాగుండదా?'

'బాగానే ఉంటుంది. ఇంట్లో ఎవరికైనా బాగుండనప్పుడు నేను సుఖంగా ఎలా పడుకోగలను?'

'ఇంట్లో ఎవరెవరికి బాగుండదు?'

'ఎవరికీ బాగుండదు. ఒకరికి శరీరం బాగుండదు, ఒకరికి మనసు బాగుండదు. ఒకరి ఆలోచన బాగుండదు, ఒకరికి మాట బాగుండదు. నేనొక్కడినీ బాగుంటే అందరూ బాగుంటారా? అసలు నేను ఆనందంగా, ఆరోగ్యంగా ఉంటే ఎందరికి బాగుంటుంది? అందరూ బాగుండేది కల్ల! అంతా బాగుండేది కల! కదా స్వామీజీ?'

స్వామీజీ చిరునవ్వు నవ్వాడు.

'లోకా: సమస్తాస్సుఖినోభవంతు!' అని గట్టిగా అని లోపలికి వెళ్లిపోయాడు.

నిజమే! మన ఆరోగ్యం మనది కాదా? ఎలా అవుతుంది?

తల్లి గర్భంలో ఉన్న శిశువు తల్లి ఆరోగ్యంతో పాటు ఒడిదుడుకులు పడుతూ ఉంటాడు. ప్రకృతి ఒడిలో ఉన్న మనం ప్రకృతిని వేధిస్తూ మన ఆరోగ్యాలను బాధించుకుంటూ అలా సాగిపోతూ ఉంటాం.

అందుచేత ఆత్మవిద్య అయిన జ్యోతిషశాస్త్రం గురించి తెలుసుకోవటం ఆయుర్వేదాచార్యులందరికీ ఒకప్పుడు అనివార్యం!

మనకి రెండు శరీరాలుంటాయి- భౌతికమైనది, అలౌకికం, లేదా తాత్వికమైనది. ఆ అలౌకిక శరీరం ఒకరి జాతకంలో దాగి ఉంటుంది. భూత, భవిష్యత్, వర్తమానాల లోపలి పరిధులను దాటి ఒక వ్యక్తి యొక్క ప్రయాణం కాలగమనం ద్వారా నిర్దేశించటం అందువలన ఈ శాస్త్రం ద్వారా సాధ్యం. ఇది కేవలం ఎప్పుడు ఏమవుతుందో చెప్పే

శాస్త్రం కాదు. నాల్గు వేదాలకు గల ఆరు వేదాంగాలలోని అయిదవ వేదాంగం జ్యోతిషశాస్త్రం.

ఏ అనారోగ్యమైనా ముందర ఈ తాత్విక శరీరం నుంచి జన్మిస్తుంది. అక్కడి నుండి భౌతిక శరీరానికి వ్యాపిస్తుంది. అనారోగ్యం ఏదైనా రెండు శరీరాలలో ఉండితీరాల్సిందే. ఉంటే రెండింటిలో ఉంటుంది. లేకపోతే అసలు కనిపించదు. అందుచేత ఏ వ్యాధి అయినా వ్యక్తి మానసిక పరిస్థితిని కలుపుకుని ముందుకు వస్తుంది.

అందుచేత మూడు విషయాలు రూఢిగా గుర్తుంచుకోవాలి. చంద్రుడు మనస్సును ప్రతిబింబిస్తాడు, లగ్నం శరీరాన్ని చూపిస్తుంది. రవి ఆత్మగురించి చెబుతాడు. శాస్త్రం ప్రకారం ఈ మూడు– చంద్రుడు, లగ్నం, రవి ఎటువంటి గ్రహం చేత పీడింపబడనప్పుడు సంపూర్ణ ఆరోగ్యం ఆ వ్యక్తికి లభిస్తుంది. ఇందులో సందేహం లేదు.

ఈ అలౌకిక శరీరంలో కొన్ని జన్మత: సంక్రమించు వ్యాధులుంటాయి. శని, రాహు, కేతువుల పరిస్థితిని పరిశీలించి కర్మబద్ధమైన ఈ వ్యాధులను నిర్ణయించవచ్చును. అందుచేత వ్యాధులు రెండు విధాలు– అంతర్లీనమైనవి, సక్రియమైనవి.

జాతకంలో ఏదైనా స్థానం గానీ, గ్రహం కానీ చెడు గ్రహ ప్రభావం, లేదా అశుభ గ్రహ సంయోగంలోనైనా ఉన్నప్పుడు ఆ గ్రహం తాలూకు వ్యాధి అంతర్లీనంగా అలౌకిక శరీరంలో దాగి ఉంటుంది. ఆ గ్రహం యొక్క దశ, లేదా గోచారంలో చంద్రునికి 2, 12 లో కానీ, సప్తమ, అష్టమంలో కానీ సంచరించినప్పుడు పూర్తి స్థాయిలో ఈ వ్యాధి బయటపడుతుంది. లగ్నం బలహీనమైనప్పుడు ఏ బాధించే గ్రహచారం (దశ) లేదా గోచారం వచ్చినా అనేక రకాల రోగాలు వ్యక్తిని బాధిస్తూ ఉంటాయి.

మానవ జీవితం కేవలం ఈ భూమి మీద ఆధారపడిలేదన్న సంగతి అవగాహనలోకి రావటం కష్ట సాధ్యం. కాకపోతే మనకు ఎన్నో ఆలోచనలను కలిగిస్తూ ఉన్నప్పటికీ మనకు కనిపించకుండా చేతికి చిక్కకుండా ఉండే ఈ మనస్సు గురించి 'ఆలోచించ' గానే ఒక్కసారి అనంతమైన విషయాలు ముందుకు వస్తాయి. భౌతికానికీ, అలౌకికానికీ ఇదే వారధి. మన జీవితం, మన ఆరోగ్యం మరి మన మనస్సుతో సంబంధం పెట్టుకోలేదా?

మిత్రుడొకాయన చలికాలంలో ఒకమాట అంటూ ఉంటాడు. 'ఈ చలిని తట్టుకోవటం చాలా కష్టం సార్, ఎండాకాలమైతే వేడిగా ఉన్నా ఏదో గాలివేసినా బాగానే ఉంటుంది!' ఎండాకాలంలో మరల చప్పరించేస్తాడు.

'సార్, ఇదెక్కడి ఎండ? మరీ 43 డిగ్రీలా? ఇంకేం మాట్లాడతాం? ఏ పనీ చేయలేకున్నాం సార్'.

నాలుగు వానలు పడగానే నన్ను చిరాకుగా చూస్తాడు. 'సార్, దిక్కుమాలిన వాన! ఇంటికిపోనీదు, ఆఫీసుకు రానీదు. జలుబులు, దగ్గులు, నీరు త్రాగాలంటే భయం. అన్నీ రోగాలే! నాన్‌సెన్స్' జ్యోతిషం నిజమే. కానీ ఎక్కడో, కొన్ని లైట్ ఇయర్ల దూరాలున్న నక్షత్రాలు, గ్రహాలు, మన శరీరాన్ని, మనస్సును, ఆరోగ్యాన్ని మన కర్మలను ప్రభావితం చేస్తున్నాయని నమ్మాలంటే కొద్దిగా అటూ ఇటూ చూడాలనిపిస్తుంది. ఆ మాటకొస్తే సూర్యుడు చాలా దూరం ఉన్నాడు. కానీ ఒక్క డిగ్రీ టెంపరేచర్ పెరిగిందీ అనగానే నాలుక ఎండిపోతున్నది. గ్రహాలు ఇంకా దగ్గరలో ఉన్నాయి! నక్షత్రాల శక్తి సూర్యుని ద్వారా, గ్రహాల మీదుగా మనకు చేరుతున్నది.

నిజాలు అబద్ధాలుగా కనిపించటమే ఈ సృష్టిలోని మర్మం. చంద్రుడు 4.6 బిలియన్ సంవత్సరాల క్రితం ఏర్పడినాడంటే నమ్మగలమా? చంద్రుడి సైజుకి 400తో గుణిస్తే సూర్యుని సైజు ఏర్పడుతుందంటే ఆలోచించగలమా? భూమికి, సూర్యుడికి మధ్య ఉన్న దూరంలో 1/400 వ వంతు దూరం భూమికి, చంద్రునికి మధ్య ఉన్నది.

సూర్యుడు ప్రతి సంవత్సరం చేసే కదలికలను (భూమి నుండి కనిపించినట్లు) చంద్రుడు ప్రతి మాసం అనుకరిస్తాడు. చంద్రుడు జాతకంలోని అన్ని రాశులమీదుగా 27.322 దినాలలో ప్రయాణం చేసేస్తాడు. ఇదంతా యాదృచ్ఛికం కాదు. అలా జరగటం వలన, ఈ సూర్యునికి, భూమికి, చంద్రునికి మధ్య ఒక పరిస్థితి ఏర్పడింది. అదే అన్నింటిలో నిరంతర స్పందన. అదే ప్రాణశక్తిని సృజించింది. స్త్రీలలో ఋతుస్రావం ప్రజోత్పత్తికి సంబంధించినది. ఇది సరిగ్గా ఇన్ని దినాలకే జరుగుతుంది.

ఒక దినం, ఒక రాత్రి ఇటువైపున ఉండి అటువైపున అనంతమైన బ్రహ్మాండ కాలాన్ని నిలబెడితే రెండింటికీ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1475**

* * *